త్రివర్ణ శోభితం..!

- ఘనంగా భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- వాడవాడలా జాతీయ జెండాను ఎగురవేసిన ప్రజలు, ప్రజాప్రతినిధులు

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ముషీరాబాద్/అంబర్‌పేట జోన్ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఏ వీధి చూసినా.. ఏ ఇంటి మిద్దె చూసినా మువ్వెన్నెల జెండా రెపరెపలాడుతూ కనిపించింది. పాఠశాలల విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, రాజకీయ పార్టీల కార్యాలయాల ప్రాంగణాలు త్రివర్ణ తోరణాలతో కళకళలాడాయి. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటాలు చేసి ప్రాణాలు అర్పించిన మహనీయులు, అమరులకు నివాళులర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుల పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వక్తలు కోరారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

– ముషీరాబాద్/అంబర్‌పేట జోన్ బృందం


కాచిగూడ బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం వద్ద జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్


రాంనగర్‌లోని తన నివాసం వద్ద జాతీయ జెండా ఎగురవేసిన మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ


వీఎస్‌టీ కార్యాలయంలో మాట్లాడుతున్న యూనియన్ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి


వివేక్‌నగర్‌లో జాతీయ జెండాను ఎగురవేసిన ప్రొ. నాగరాజారావు, కాలనీ ప్రతినిధులు


అంబేద్కర్ కళాశాలలో తుపాకులతో విన్యాసం చేస్తున్న ఎన్‌సిసి విద్యార్థులు


రాచకొండ ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో జెండాకు వందనం చేస్తున్న కమిషనర్ సుధీర్‌బాబు


ముషీరాబాద్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్


బాగ్‌లింగంపల్లిలో జెండాను ఆవిష్కరిస్తున్న మహంకాళి జిల్లా బీజేపీ అధ్యక్షుడు భరత్ గౌడ్


లింగంపల్లి కర్ణాటక సాహిత్య మందిర్ వద్ద జెండాను ఎగురవేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్


నల్లకుంట పోలీస్‌స్టేషన్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పోలీసులు


చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌లో స్వాతంత్ర్య దినోత్సవంలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న చిక్కడపల్లి ఏసీపీ ఎల్.రమేష్‌కుమార్, సీఐ రాజునాయక్, డీఐ శంకర్, ఎస్సైలు అభిలాష్, శివప్రసాద్, కరీమ్


అరుంధతినగర్‌లో జెండాను ఆవిష్కరించిన టీజేఎస్ అధినేత ప్రొఫెసర్ కోదండరాం


అంబేద్కర్ పాఠశాలలో చిన్నారులతో కలిసి జెండాను ఆవిష్కరిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు


బాగ్‌లింగంపల్లిలో జెండాను ఆవిష్కరిస్తున్న ప్రముఖ వ్యాపారవేత్త రమేష్ రెడ్డి


సుందరయ్య పార్కులో జెండాను ఆవిష్కరిస్తున్న వాకర్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నిరంజన్‌రెడ్డి , మనోహర్‌రెడ్డిలు


కవాడిగూడలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ జి.రచనశ్రీ



లిబర్టీలోని ఆప్ కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న డా. దిడ్డి సుధాకర్


అంబర్‌పేట పటేల్‌నగర్‌లో స్వాతంత్ర్య వేడుకల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్


గోల్నాకలో స్వాతంత్ర్య వేడుకల్లో కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్


నారాయణగూడలోని శివసేన కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న గౌట్ గణేష్


అశోక్‌నగర్ నగర గ్రంథాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో చైర్మన్ కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డి


న్యూ బోయిగూడలోని ప్రభుత్వ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు


జవహర్‌నగర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ముఠాగోపాల్, జైసింహ, నరేష్, రాకేష్


గురుసంకల్పం మానసిక వికలాంగుల వృత్తి శిక్షణ, పునరావాస కేంద్రంలో రెబక్కా, సుబ్బలక్ష్మి


బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన పార్టీ అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి


బీసీ హాస్టల్ వద్ద జాతీయ జెండా ఎగురవేస్తున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య


గాంధీనగర్‌లో స్వాతంత్ర్య దినోత్సవంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్, నేతలు


నల్లకుంట మాతృశ్రీ లేన్‌లో స్వాతంత్ర్య వేడుకల్లో కార్పొరేటర్ అమృత, బీఆర్‌ఎస్ నాయకుడు బిల్డర్ ప్రవీణ్ కుమార్


అంబర్‌పేట ప్రధాన రోడ్‌లో స్వాతంత్ర్య వేడుకల్లో బీజేపీ సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షులు గౌతంరావు


బాగ్‌అంబర్‌పేటలో స్వాతంత్ర్య వేడుకల్లో కార్పొరేటర్ బి.పద్మావెంకట్‌రెడ్డి


అంబర్‌పేటలో స్వాతంత్ర్య వేడుకల్లో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్


అంబర్‌పేటలో స్వాతంత్ర్య వేడుకల్లో మాజీ ఎంపీ వీహెచ్, అంబర్‌పేట కాంగ్రెస్ నేతలు


ఇందిరాపార్క్ చౌరస్తాలో జెండాను ఆవిష్కరిస్తున్న, ఎంపీ అనిల్ కుమార్‌యాదవ్

అధిక ధరలకు విక్రయిస్తున్న మద్యం బాటిళ్లు స్వాధీనం

కాచిగూడ: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వైన్ షాపులు పూర్తి మూసివేశారు. ఇదే అదనుగా భావించిన నింబోలిఅడ్డకు చెందిన జి.సత్యం కాచిగూడ ఇసామియాబజార్ లేబర్ అడ్డ వద్దా అధిక రేట్లకు మద్యం విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. అతడి వద్ద నుంచి మొత్తం 40 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నైపుణ్యాలు ఉంటే ఏ రంగంలోనైనా రాణిస్తారు

నల్లకుంట: ఏం చదివామన్నది ముఖ్యం కాదని వృత్తి నైపుణ్యాలు ఉంటే యువత ఏ రంగంలోనైనా రాణిస్తారని డీఎంసీ మారుతీదివాకర్ అన్నారు. నల్లకుంట శివం సిండికేట్ బ్యాంక్ చౌరస్తా సమీపంలోని ఆర్ఎస్‌టీ టెక్నాలజీస్‌లో వృత్తి నైపుణ్యాల్లో శుక్రవారం ఉచిత శిక్షణ పొందుతున్న విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన ఏఎంహెచ్‌ఓ డాక్టర్ హేమలత, సీఈవో రంజిత్‌కౌర్‌తో కలిసి మెరిట్ విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేసి మాట్లాడారు. విద్యార్థులు కచ్చితమైన లక్ష్యంతో ముందుకు సాగితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని చెప్పారు. నైపుణ్యాలు లేకుండా ఏ రంగంలోనూ రాణించలేరన్నారు. యువత క్రమ శిక్షణతో పాటు దేశభక్తిని కలిగి ఉండాలని కోరారు.

ఓటర్ జాబిత అవకతవకలపై నిరసన

అంబర్‌పేట: ఓటర్ల జాబితా అవకతవకలపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు ఆ పార్టీ నేతలు నిరసన కార్యక్రమం చేపట్టారు. గురువారం రాత్రి కాంగ్రెస్ ఖైరాతాబాద్ జిల్లా మహిళ విభాగం అధ్యక్షురాలు శంభుల ఉషా శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో అంబర్‌పేట ఓట్ చోరీపై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ వి.హనుమంతారావు, రాష్ట్ర మహిళ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు హాజరయ్యారు. దేశ వ్యాప్తంగా ఓటర్ల జాబితాను బీజేపీ అనుకులంగా మార్చుకుంటోందని ఆయన ఆరోపించారు.

అసమానతలు రూపుమాపడానికి యువత పోరాడాలి

కాచిగూడ: దేశంలో ఆర్థిక, సామాజిక అసమానతలు రూపుమాపడానికి యువత పోరాడాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అంబర్‌పేట నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో, బీసీ కాలేజీ హాస్టల్స్‌లలో, బీసీ సంఘాల కార్యాలయాల్లో ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన కాచిగూడలో మాట్లాడుతూ భారతదేశాన్ని అగ్రదేశంగా తీర్చిదిద్దడానికి విద్యార్థులు, యువత తీవ్రంగా కృషి చేయాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో భారతదేశం అగ్రదేశంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. 100 శాతం అక్షరాస్యత కలిగిన దేశంగా భారతదేశం అడుగులు వేయాలన్నారు.

మధురంగా అన్నమయ్య, త్యాగరాజ కీర్తనలు

చిక్కడపల్లి: శాస్త్ర సంగీత సాహిత్య సమ్మేళనం ఆధ్వర్యంలో పలువురు ప్రముఖులకు ఎస్‌ఎఫ్‌సీ చైర్మన్ కోమల్‌కపూర్ ముఖ్యఅతిథిగా హాజరై పురస్కారం ప్రదానం చేసి సన్మానించారు. తొలుత సంగీత గురువు శ్రీనివాసయాదవ్ అన్నమయ్య, త్యాగరాజ కీర్తనలను మధురంగా ఆలపించారు. నృత్య గురువు బాలత్రిపుర సుందరి తన శిష్య బృందంతో చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రేక్షక రంజకంగా సాగింది. త్యాగరాయ గానసభలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖులు వంశీ రామరాజు, సాధు మత, జ్ఞానమయి, లక్ష్మీనారాయణశర్మ పాల్గొన్నారు.

మోదీ ‘ఓటు చోరీ’ ప్రజాస్వామ్యానికి ద్రోహం

కవాడిగూడ: ఎన్నికల కమిషన్ సహకారంతోనే బీజేపీ ఎన్నికల కుంభకోణానికి పాల్పడిందని ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆరోపించారు. మోదీ ‘‘ఓటు చోరీ’’ప్రజాస్వామ్యానికి ద్రోహమని అన్నారు. లిబర్టీలోని ఆప్ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం, ప్రజాస్వామ్యంతో పాటు భారత దేశ సమాఖ్య నిర్మాణాన్ని దెబ్బ తీస్తుందని విమర్శించారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేసి ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌పై సాక్ష్యాలు లేని కేసులు పెట్టిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు పోరాడిన ఆదర్శాలను ముందుకు తీసుకెళ్తామన్నారు. భగత్‌సింగ్, మహాత్మా గాంధీ, బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితో రాజ్యాంగాన్ని రక్షించుకుంటామని తెలిపారు.

ఆర్యవైశ్యులు సేవలో ముందుంటారు

కాచిగూడ: ఆర్యవైశ్యులు సమాజ సేవలో ఎప్పుడు ముందుంటారని వాసవీ ఫౌండేషన్ ఫర్ ఎంపవర్‌మెంట్ చైర్మన్ గెల్లి రమేష్ అన్నారు. శుక్రవారం కాచిగూడలో వైశ్య హాస్టల్ అధ్యక్షుడు ఉప్పల రాజేశ్వర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆర్యవైశ్యులు ఒక వైపు వ్యాపార రంగంలో రాణిస్తూ మరోవైపు సామాజిక సేవలోనూ ముందున్నారని అభినందించారు. వైశ్యహాస్టల్ ట్రస్ట్ బోర్డు ప్రధానకార్యదర్శి కొండ్లే మల్లికార్జున్ మాట్లాడుతూ... హాస్టల్‌లో విద్యార్థులకు మరిన్ని మెరుగైన వసతులు కల్పించే విధంగా కృషి చేస్తున్నాట్లు తెలిపారు.

‘స్వాతంత్ర్య ఫలాలను కేంద్రం కాలరాస్తోంది’

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: దేశంలో బీజేపీ ప్రభుత్వం స్వాతంత్ర్య ఫలాలను కాలరాస్తోందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ విమర్శించారు. మతోన్మాద రాజకీయాలతో రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ సామాజిక, ఆర్థిక అసమానతలను పెంపొందిస్తున్నారని అన్నారు. శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎస్‌వీకే ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతకముందు సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వ విధానాల వల్ల మతోన్మాదం, కులోన్మాదం, అరాచకాలు పెరుగుతున్న దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ దేశంలో రాజ్యాంగాన్ని, సార్వభౌమాధికారాన్ని, లౌకికతత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైన ఉంది అన్నారు. దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతోందని విమర్శించారు. నేడు దేశంలో యువత నిరుద్యోగంతో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. నేటికీ దళితులు, గిరిజనులు, బీసీలు, మైనార్టీలు విద్యలో వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్‌వీకే కార్యదర్శి ఎస్.వినయకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్రం మేనేజింగ్ కమిటీ సభ్యులు బుచ్చిరెడ్డి, సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

రూ.8,500 కోట్ల ఫీజు బకాయిలు చెల్లించాలి

డిప్యూటీ సీఎంకు బీసీ విద్యార్థి నేతల విజ్ఞప్తి

కాచిగూడ: రాష్ట్రంలోని 16లక్షల 75వేల మంది విద్యార్థుల రూ.8,500 కోట్ల ఫీజు బకాయిలు చెల్లించాలని బీసీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శుక్రవారం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కను కలిసి ఆయన విద్యార్థు ఫీజు బకాయిల విషయంపై చర్చించి వినతి పత్రం అందజేశారు. స్కాలర్‌షిప్స్ బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు.

విద్యార్థులకు క్రమశిక్షణ అవసరం

నల్లకుంట: విద్యార్థులకు క్రమ శిక్షణ ఎంతో అవసరమని దూరదర్శన్ పూర్వ డైరెక్టర్ పి.మధుసూదన్‌రావు అన్నారు. శుక్రవారం న్యూ నల్లకుంటలోని బ్రాహ్మణ విద్యార్థి వసతి గృహం గ్రంథాలయం హాల్‌లో బ్రాహ్మణ విద్యార్థి వసతి గృహం ట్రస్ట్ అధ్యక్షుడు మంత్రి రామారావు అధ్యక్షతన ట్రస్టీ సభ్యులు, విద్యార్థుల ఆత్మీయ సమావేశం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. వివిధ జిల్లాలోని ప్రతిభా వంతులైన పేద బ్రాహ్మణ విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఆశ్రయం కల్పించడం అభినందనీయమని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం జీవితాలు త్యాగం చేసిన మహనీయుల అడుగుజాడల్లో నడవాలని విద్యార్థులకు సూచించారు. సనాతన



ధర్మాన్ని పుట్టుతోనే ఆకలింపు చేసుకునే బ్రాహ్మణ యువత సనాతన హైదవ సంస్కృతిని కాపాడుకునేందుకు తమ వంతు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఇద్దరు బ్రాహ్మణ ప్రముఖులు నాగర్‌కర్నూల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ డా. వెలుదండ సత్యనారాయణ, గాంధీ ఆస్పత్రి విశ్రాంత ఆర్థోపెడిక్ వైద్యుడు డాక్టర్ వాసుదేవరావులను శాలువాలతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.